



షాహిద్ భగత్ సింగ్ మండే అగ్ని గోళం జ్వలించే నిప్పుకణిక

ఎగిసిపడే విప్లవ పతాక.

పేరు వింటేనే మన రోమాలు నిక్కబొడుచుకుంటాయి. 23 ఏళ్ల వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ఉరి కొయ్యను ముద్దాడాడు. మార్చి 23, 1931 రాత్రి 7.30 గంటలకి తన స్నేహితులయిన విప్లవ యోధులు సుఖ్ దేవ్, రాజ్ గురులతో పాటు అసువులు బాశాడు. నిరంకుశ బ్రిటిష్ ప్రభుత్వం వారి ముగ్గురినీ వరుసగానిల్చోబెట్టి ఉరి తీసింది. ఉరి కొయ్య ముందు నిల్చుని కూడా ఆ ముగ్గురూ ఏ మాత్రం భయపడలేదు. ఆ ధైర్యమే ప్రవాహంలా మారి తరువాతి తరాలకు చేరింది.

దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయులు సుఖ్ దేవ్, రాజ్ గురు, భగత్ సింగ్ లు అమరులయిన రోజు ఈ రోజు. వారి బలిదానాలను స్మరించుకుంటూ, వారి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని, వారి ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరం పునరంకితం కావాలి.

ఇదే మనం వారికి అర్పించే నివాళి.

దేశం మొదట

కుటుంబం తరవాత

నేను చివర

ఇది మన భావన అయినప్పుడు ఇక భారతం వికసించినట్లె!!